


"ఏ పేటప్పటికి మాకు సెలవార్, అంటారో" అన్నాడు రమణారావు. కంపార్ట్‌మెంటు పెంకో తొంగి చూస్తూ.

"ఆగాడేంటి" అన్నాడు రాధాకృష్ణయ్య.

గార్డు విజిల్ ఊదాడు. రైలు ముందుకు కదిలింది.

"ఉంటాము. ఊరుచేరంగానే ఉత్తరం రాయండి. లేకపోతే మా అక్కయ్య కంగారు పడుతుంది."

"తప్పకుండా"

రమణారావు దారి దూరమయేదాకా చేయి ఊపి లోపలకువచ్చి ఎదుట్నే కూర్చున్నాడు రాధాకృష్ణ. సిగరెట్ వెలిగించుకుని పక్కనేవున్న కిటికీ లోంచి దృష్టిసారించాడు. వర్షాకాలపు మబ్బు లున్నాయి. అతడలా చూస్తుండగానే ఆ స్మృతులు అతని మనసును ఆక్రమించుకోసాగాయి.

* * *

ఆరోజు రాత్రి, పదిగంటలవేళ, మదరాసెక్స్‌ప్రెస్‌తో ఇంక వెళ్ళవలసిన రాధాకృష్ణ, సగాన్ని అయిపోయి నాయని ప్రశాంతవదనుడై రూములోంచి బయటికి వచ్చాడు. అది మద్రాస్ బజార్లోకి తీసుకుపోతుంది. సాధువుల్లా కొంత దూరంలో పోతున్న యమహా బజార్లో, ఒక్క కిళ్ళీ కొట్టు తెరచివుంది. అక్కడ సిగరెట్ కొనుక్కుని వెలిగించుకుని అవతలనేవున్న మూసివున్న కొట్టుతాలూకు అరుగుమీద కూర్చున్నాడు. అనుమానం అతని దిక్కు, రెండురోజుల క్రితం కృష్ణారావునుండి వచ్చిన ఉత్తరమూ, పాతికేళ్ళపైబడిన వివాహిత యువతిలో జీవించినంత క్రమ్ముతున్న వెంకట్రావు దాదాయి బాతురు కాత్యాయని గుర్తొచ్చారు. వారిని ప్రత్యక్షం అప్పట్లో చూస్తున్నా ప్రత్యక్షం చేయని స్త్రీరు వెంకట్రావు దాదాయి.

అన్నగారు ఎన్నిసార్లు చెప్పినా, బంధువులూ పెత్తనంగా ఎన్నిసంబంధాలు చూపించినా, పెళ్ళికి విరక్తితో 'అలా ఉండిపోతాను' అని పూనుకునే ఆ వెంకట్రావు దాదాయిలంటే, ఆయనలోవున్న కొన్ని గుణాలు ఎరిగి కూడా, రాధాకృష్ణకి గౌరవం తగ్గిపోయింది. పెళ్ళికాని ఆడపిల్ల యింట్లో వుంటే కాకుల్లా పొడిచే సంఘాన్ని అతనేనాడూ సమర్థించలేదు. కపటం సహించలేదు కూడా. కాని, నిండు యౌవనంలో అనాథత్వాయనిలా వుండే ఆ అమాయకురాలిని చూసినప్పుడు, అడవిగా గాచిన వెన్నెల అయిపోయిన ఆమె జీవితాన్ని తల్చుకున్నప్పుడు, వెర్రి ఆవేశమూ, కసీ ప్రజ్వరించేవి అతనిలో — అందువల్ల జరిగేదేమీ లేదని తెలిసీ — ఎందుచేతనంటే కాత్యాయని బంగారపు బొమ్మే కాదు చాలా అమాయకురాలు కూడా. మూడు సంవత్సరాలపాటు కాలేజీలో చదివిన ఆ అమ్మాయి

